
తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 117
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం, 14-11-2023




## జయభేరి అక్షర తూటా




ఫేస్బుక్ లనో ట్విట్టర్ ఖాతాలనో...
వాట్స్ అప్ లలో ఈ తిట్ల పురాణం ఇకనైనా ఆపండ్రా..
గిట్ల గాయగాయి మొత్తుకుంటూ ఏడ పెడ రాసేటోళ్ళు
ఎలక్షన్లప్పుడు డైరెక్ట్ గా పోయి ఓటేస్తే చాలు..

గలాంటి మంచి పని చేయరు గాని,
ఫేస్బుక్లలో యమ రాసుడు రాస్తరు,
రాజకీయ ఉపన్యాసాలు చేస్తరు...

అసలే హైదరాబాద్ విశ్వ నగరంగా మారుతుంది.
24 గంటలు నల్లదిప్పితే నీళ్లు రావాల్నట..

గదంతా ఇక చాలు..
డైరెక్ట్ గా ఓటు తో బుద్ధి చెబుదాం...
కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకుందం ఏమంటరు..!

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



2 లో

# షార్ట్ సర్క్యూటే కారణమా?

## 9 మంది మృతి.. తీవ్ర గాయాలతోమరొకరు

నాంపల్లి బజార్ఘాట్లో సోమవారం ఉదయం జరిగిన భారీ అగ్ని ప్రమాదం ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందడంతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. ఒకపక్క ఇండ్ల నుంచి ఆర్తనాదాలు.. మరోపక్క కెమికల్ డబ్బాలు పేలడంతో పెద్ద పెద్ద శబ్దాలు వచ్చాయి.. దీంతో ప్రమాదం జరిగిన భవనం చుట్టూ ఉన్న కుటుంబాలు భయంతో వణికిపోయాయి. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక, బల్దియా, సంబంధిత ఇతర శాఖలు వెంటనే స్పందించాయి. అప్పటికే ప్రమాదస్థాయి పెరిగిపోయి.. ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగిపోయింది. దీపావళి పండుగ కావడంతో చాలా మంది అర్ధరాత్రి దాటేవరకు ప్రజలు మేల్కొనే ఉన్నారు. విద్యా సంస్థలకు సెలవు కావడంతో సోమవారం ఆలస్యంగా నిద్రనుంచి మేల్కొన్నారు. కొంతమంది పిల్లలు సోమవారం ఉదయం తమ ఇండ్ల ముందు పటాకులు కాల్చారు.




# రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటన

జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్న టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. సొంత నియోజకవర్గం కొడంగల్ పైనా ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఇవాళ ఒక్కరోజే కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. రోడ్ షో ద్వారా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. దౌల్తాబాద్, మద్దూరు, కోస్గిలో కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. తను కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ.. ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. రెండుసార్లు అధికారమిస్తే చేసిందేమీ లేదు గానీ.. మళ్లీ అధికారం కావాలని ఏం ముఖం పెట్టుకుని అడుగుతున్నారని ప్రశ్నించారు. ఓట్లు వేయించుకుని పనులు చేయకుండా కాలయాపన చేసిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు రేవంత్ రెడ్డి. అంతకుముందు దౌల్తాబాద్ రోడ్షోలో ఆసక్తికర సన్నివేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే గుర్నాథరెడ్డి తిట్టారంటూ మహిపాల్రెడ్డి వర్గీయులు రేవంత్ ముందే గొడవకు దిగారు. రోడ్షో చేస్తున్న వాహనంపైనే వాగ్వాదానికి దిగారు. దీంతో గుర్నాథరెడ్డితో క్షమాపణ చెప్పించారు రేవంత్రెడ్డి. తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని సోనియా గాంధీ భావించారు. కానీ ఒక్క కుటుంబం మాత్రమే బాగుపడిందని కాంగ్రెస్ ఇంఛార్జ్ మానిక్రావు ఠాక్రే పేర్కొన్నారు. తెలంగాణ క్రిస్టియన్ కమ్యూనిటీ డిక్లరేషన్ ఫర్ పొలిటికల్ పార్టీస్ అనే ప్రోగ్రామ్లోనూ రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ మతపెద్దలు కొన్ని డిమాండ్లతో ఓ డిక్లరేషన్ ఇచ్చారు. ఆ డిక్లరేషన్ ఆమోదించేందుకు తనవంతు కృషి చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. డిసెంబర్ అంటే మిరాకిల్ నెల. 2023 డిసెంబర్లో ఒక మిరాకిల్ జరగబోతుందన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ జెండా ఎగిరింది. తెలంగాణతో పాటు ఢిల్లీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# సెమీఫైనల్లో వర్షం పడితే ఫలితం ఎలా నిర్ణయిస్తారు?





వన్డే ప్రపంచకప్లో సెమీ ఫైనల్ మ్యాచ్లకు రంగం సిద్ధమైంది. నవంబర్ 15న ముంబై వేదికగా జరిగే తొలి సెమీ ఫైనల్ మ్యాచ్లో భారత్, న్యూజిలాండ్ తలపడనున్నాయి. నవంబర్ 16న కోల్కతాలో రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇందులో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. భారతదేశంలోని కోస్తా ప్రాంతాల్లో రుతుపవనాల కారణంగా వర్షాలు కురుస్తున్నాయి. కాబట్టి, ఈ మ్యాచ్లకు కూడా వర్షం ఆటంకం కలిగిస్తుందనే భయం ఉంది. అయితే ఈ భయం మధ్య ఐసీసీ నిబంధనల ప్రకారం మ్యాచ్ జరగడం ఖాయం. ఎందుకంటే సెమీఫైనల్ మ్యాచ్ల ఫలితాలను నిర్ణయించడానికి ఐసీసీ నిబంధనలను ప్రవేశపెట్టింది. ఆ నిబంధనల ప్రకారం ఈసారి కూడా నాకౌట్ దశ మ్యాచ్లు జరగనున్నాయి. ఆ నిబంధనల పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి. సెమీఫైనల్ మ్యాచ్ల సమయంలో వర్షం కురిస్తే, మ్యాచ్ రిజర్వ్ డే ప్లేలో కొనసాగుతుంది. అంటే బుధవారం మ్యాచ్ నిర్వహించలేకపోతే గురువారం మ్యాచ్ నిర్వహించనున్నారు.
వర్షం కారణంగా మ్యాచ్ మధ్యలో ఆగిపోతే, మరుసటి రోజు మ్యాచ్ కొనసాగుతుంది. ఇక్కడ మ్యాచ్ ఆగిపోయిన పాయింట్ నుంచి మ్యాచ్

మిగతా 2 లో



లక్ష్మన్నకు అండగా గౌడన్నలు

3 లో



అంతకు మించి

7 లో

# ఐఐఎంల స్వతంత్రతకు చెల్లు!

## కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు
## రాష్ట్రపతికి విశేష అధికారాల కల్పన



జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 13:

దేశంలోని ప్రతిష్ఠాత్మక ఉన్నత విద్యాసంస్థలైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం)ల స్వతంత్రతను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఐఐఎంలపై రాష్ట్రపతికి విశేషాధికారాలు కల్పించింది. నూతన నిబంధనల ప్రకారం.. దేశంలోని అన్ని ఐఐఎంలకు రాష్ట్రపతి 'విజిటర్'గా ఉంటారు. బోర్డు ఆఫ్ గవర్నర్స్ చైర్పర్సన్, డైరెక్టర్ల నియామకం లేదా తొలగింపుపై రాష్ట్రపతికి అధికారం ఉంటుంది. అదేవిధంగా చట్ట ప్రకారం 'విజిటర్' ఆదేశాలను పాటించడం లేదని భావిస్తే.. సమర్థంగా విధులు నిర్వహించడం లేదని అనిపిస్తే బోర్డును రద్దు చేసేందుకు కూడా రాష్ట్రపతికి అధికారాలు కల్పించారు. కొత్త డైరెక్టర్ల నియామకానికి సంబంధించి సెర్చ్ ప్యానెళ్ల నియామకం, పాలసీ నిర్ణయాలు, వార్షిక బడ్జెట్ల ఆమోదం, ఫీజుల నిర్ణయం వంటి అంశాలపై కూడా రాష్ట్రపతికి అధికారం ఉంటుంది. అంతకుముందు ఈ బోర్డు రద్దు క్లాజ్ ఉండేది కాదు. డైరెక్టర్ల నియామకంలో బోర్డుకే పూర్తి బాధ్యత, అధికారం ఉండేది. ఐఐఎం రూల్స్2018ని సవరిస్తూ తీసుకొచ్చిన ది ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్మెంట్ (సవరణ) రూల్స్2023 బిల్లుకు జూలైలో పార్లమెంట్ ఆమోదం తెలిపింది.

# ఎన్నికల బాండ్ల వివరాలు ఇవ్వండి




జయభేరి, న్యూఢిల్లీ :

ఎన్నికల బాండ్ల పథకం ప్రవేశపెట్టిన నాటి నుంచి 2023 సెప్టెంబర్ 30 వరకు ఎన్నికల బాండ్ల ద్వారా సేకరించిన విరాళాల వివరాల్ని ఈ నెల 15లోపు తమకు సమర్పించాలని ఆయా రాజకీయ పార్టీలను ఈసీ కోరింది. ఎన్నికల బాండ్ల విరాళాలపై తాజా సమాచారంతో తమ ముందుకు రావాలని ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా వివరాల్ని కోరుతూ ఆయా రాజకీయ పార్టీలకు ఈసీ లేఖలు రాసింది.

# వేడెక్కుతోన్న రాజకీయం

## తెలంగాణలోనే కాంగ్రెస్ అగ్ర నేతలు



కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రోజుకు మూడు సభల చొప్పున సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని పార్టీ భావిస్తోంది. అందుకే స్థానిక నాయకులతో పాటు ఢిల్లీ నుంచి కూడా అధినాయకత్వం హైదరాబాద్లో మకాం చేయబోతోంది. నవంబర్లో మొత్తం 60 సభలో వరకు నిర్వహించాలని కాంగ్రెస్ ప్లాన్ చేసింది...

మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత
జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## షార్ట్ సర్క్యూటే కారణమా?

ఈ క్రమంలోనే ఉదయం 9 గంటల సమయంలో బజార్‌ఘాట్‌లోని రమేశ్ కుమార్ జైస్వాల్‌కు చెందిన బాలాజీ అపార్టుమెంట్ సీల్ట్ (గ్రౌండ్) అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ భవనం నాలుగు అంతస్తుల్లో ఉంది. రమేశ్ వృత్తిరీత్యా కెమికల్స్‌తో కూడిన ఆయిల్స్ విక్రయిస్తుంటాడు. అపార్టుమెంట్ వెనుకాలే అతడి నివాసం ఉంది. ముందున్న తన అపార్టుమెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌ను కెమికల్స్ డ్రమ్‌ల గోడౌన్‌గా ఉపయోగించుకుంటున్నాడు. ఇక్కడి నుంచే తన కెమికల్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక పక్కన కెమికల్ డబ్బాలు నిల్వ చేశాడు. మరోపక్క ఆ అపార్టుమెంట్‌లో ఉన్న ఎనిమిది ఫ్లాట్లకు సంబంధించిన కుటుంబాలు తమ వాహనాలను పార్కింగ్ చేస్తారు. యజమాని నిర్లక్ష్యం వల్లే తొమ్మిది మంది మృతి చెందారని, మరికొందరు గాయపడ్డారని, గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ చేసిన ఒక కారుతో పాటు దాదాపు 12 బైక్‌లు ఖాళీపోయాయని తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టంతో పాటు ఆస్తినష్టం కూడా జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. బజార్‌ఘాట్‌లోని రసాయనాల గోడౌన్‌లో చెలరేగిన మంటలతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో అంటుకున్న మంటలు కొద్ది సేపటిలోనే .. మొదటి అంతస్తు నుంచి పై అంతస్తులకు వ్యాపించాయి. ప్రమాదస్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది మంటల్లో చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నం చేశారు. మరోవైపు జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయక చర్యలు చేపట్టాయి. అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డితో పాటు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు నారాయణరావు, సుధాకర్‌రావు, హరినాథ్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, మధుసూదన్‌రావు తదితర అధికారులు పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేశారు. పటాకుల వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్టు పోలీసులు చెబుతున్నారు. అయితే, షార్ట్ సర్క్యూట్‌తో పాటు, సెల్లార్‌లో ఉన్న ఏదైనా పాత వాహనం స్టార్ట్ చేసే సమయంలో వచ్చిన స్పార్క్.. కెమికల్స్‌కు అంటుకొని కూడా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నదన్న వాదన కూడా వినిపిస్తున్నది. పెట్రోలియంతో కూడిన రసాయనాలు ఉండటం వల్లే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నదని అధికారులు తెలిపారు. మంటలు వ్యాపించిన సమయంలో వెలువడే పొగలో కార్బన్ మోనాక్సైడ్ ఉంటుందని, ఈ పొగను పీల్చుకున్న వారు ఊపిరాడక వెంటనే అపస్మారక స్థితిలోకి వెళుతారని చెప్పారు. ఈ ప్రమాదంలో కూడా రసాయనాలతో కూడిన పదార్థాల పొగలు అలుముకున్నాయి. ఈ పొగతో వచ్చిన కార్బన్ మోనాక్సైడ్‌తో పాటు ఇతర హానికరమైన వాయువులు మనుషుల ప్రాణాలను హరించి వేశాయన్నారు. నేను స్విగ్గీలో పనిచేస్తూ ఈ భవనం పక్కనే ఉన్న ఇంటికి వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాను. నా బైక్‌ను బాలాజీ అపార్టుమెంట్ ముందు పార్కు చేశాను. ఈ అగ్నిప్రమాదంలో బైక్ పూర్తిగా ఖాళీపోయింది. భవనంలో చెలరేగిన మంటలతో భయపడ్డాం. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి పొగలు వచ్చిన విషయాన్ని గుర్తించాం. ప్రమాదం ఎలా జరిగిందో తెలియదు. ఇప్పుడు తాను స్విగ్గీలో ఎలా పనిచేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి వరకు వేడుకల్లో ఉన్నాం. సోమవారం ఉదయం కొంత ఆలస్యంగా నిద్రనుంచి మేల్కొన్నాం. భవనంలో మంటలంటుకున్నాయని తెలియగానే అందరం అక్కడికి చేరుకున్నాం. మంటలను ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నించాం. అప్పటికే మంటలు తీవ్ర స్థాయిలో చెలరేగడంతో పాటు నాలుగు అంతస్తులకు వ్యాపించాయి. ఆ భవనంలో ఉంటున్న కుటుంబాలు అరుస్తూ.. పెద్ద పెద్దగా కేకలు వేశారు. చాలా బాధ వేసింది. నివాసాల మధ్య రసాయనాల గోడౌన్‌లను ఏర్పాటు చేయవద్దన్నారు. ఈ ఘటనతోనైనా అధికారులు ఆలోచించాలి.. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి... ఈ ఘటన తమను కలిచి వేసింది.. అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## వేడెక్కుతోన్న రాజకీయం..

ఎన్నికల ప్రచారాన్ని అన్ని పార్టీలు ముమ్మరం చేశాయి. ఇక ఎన్నికలకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో పోటా పోటీ ప్రచార సభలతో అన్ని పార్టీలు ముందుకెళుతున్నాయి. ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఏఐసీసీ టాప్ క్యాడర్ తెలంగాణలో మకాం వేయనుంది. ఈ నెల 17 నుంచి రాహుల్, ప్రియాంకతో పాటు ఇతర ముఖ్య నేతలు తెలంగాణలో ఉండి పలు సభలు నిర్వహించబోతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రోజుకు మూడు సభల చొప్పున సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని పార్టీ భావిస్తోంది. అందుకే స్థానిక నాయకులతో పాటు ఢిల్లీ నుంచి కూడా అధినాయకత్వం హైదరాబాద్‌లో మకాం చేయబోతోంది. నవంబర్లో మొత్తం 60 సభలో వరకు నిర్వహించాలని కాంగ్రెస్ ప్లాన్ చేసింది. అందుకు అనుగుణంగా ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణకి రెండు హెలికాప్టర్లను కేటాయించింది ఏఐసీసీ. ఇప్పటికే ఒక హెలికాప్టర్లో రేవంత్ రెడ్డి రోజుకు మూడు సభల చొప్పున తన ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అందుకు అనుగుణంగానే కార్యచరణ రూపొందించబోతోంది. ప్రస్తుతం చత్తీస్గడ్‌లో ఎన్నికల నేపథ్యంలో అధినాయకత్వం అక్కడ ఉన్నారు. చత్తీస్గడ్ ఎన్నికలు 17వ తేదీన ముగియనుండడంతో రాహుల్, ప్రియాంక తెలంగాణకి రాబోతున్నట్టుగా తెలుస్తోంది. ఈనెల 17 నుంచి రాహుల్ హైదరాబాద్‌లో ఉండబోతున్నట్టు సమాచారం. ఇక రాహుల్, ప్రియాంకతో పాటు మల్లికార్జున ఖర్గే తెలంగాణ టూర్ ని షెడ్యూల్ చేస్తున్నారు. సుమారు ఆరు రోజులపాటు ముగ్గురు తెలంగాణలోనే ఉండి పలు సభలు నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. ఒకే రోజు వివిధ ప్రాంతాల్లో రాహుల్, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే సభలు ఉండేలా కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తోంది. ఈ 15 రోజుల్లో సోనియాగాంధీతో మరో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ చూస్తోంది. ఢిల్లీ నుంచి వచ్చిన ఏఐసీసీ టీమ్ ఒకటి తెలంగాణ ఎన్నికలపై ఫోకస్ పెడుతోంది. వివిధ రాష్ట్రాల రాష్ట్రాలలో గతంలో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా పోటీ చేసిన నాయకులు ప్రస్తుతం తెలంగాణ ఎన్నికల పనులపై పనిచేస్తున్నారు. మీడియా, వార్ రూమ్ ఆక్టివిటీ, పబ్లిసిటీ, టూర్ షెడ్యూల్ ఇలా ఒక్కొక్కరు ఒక్కో బాధ్యతలను నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా 119 నియోజకవర్గాల్లో ఏఐసిసి వారు క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని పర్యవేక్షించబోతున్నారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల పర్యటనలు తెలంగాణలో ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే బిసి డిక్లరేషన్ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలంగాణలో పర్యటించారు. సిద్ధరామయ్యతో మరొక టూర్ ని ప్లాన్ చేస్తోంది తెలంగాణ కాంగ్రెస్. ఇప్పటికే కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కీలకంగా వ్యవహరించిన డీకే శివకుమార్ తెలంగాణలో రెండుసార్లు పర్యటించారు.

మొదట తాండూర్, పరిగి, చేవెళ్ల కార్నర్ మీటింగ్స్ పాదయాత్రలో పాల్గొన్న డీకే శివకుమార్ తెలంగాణలోని ఆరు గ్యారెంటీలు కర్ణాటకలోని ఆరు గ్యారెంటీలకంటే అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. సిద్ధరామయ్యతో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన రోజే డీకే శివకుమార్ కూడా కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇలా వరుస సభలతో ఎన్నికల్లో కాంగ్రెస్ ముందుకు వెళ్తోంది. రాహుల్ ప్రియాంక మల్లికార్జున్ ఖర్గేలకు సంబంధించిన టూర్ షెడ్యూల్ వార్ రూమ్ డిజైన్ చేస్తోంది.

## సెమీఫైనల్‌లో వర్షం పడితే..

తిరిగి ప్రారంభమవుతుంది. ఉదాహరణకు టీమ్ ఇండియా 25 ఓవర్లలో 200 పరుగులు చేసిన సమయంలో వర్షం కారణంగా మ్యాచ్ ఆగిపోతే, మరుసటి రోజు 26వ ఓవర్ నుంచి టీమ్ ఇండియా ఇన్నింగ్స్ ప్రారంభమవుతుంది.

సెమీఫైనల్ మ్యాచ్‌లకు అదనపు 2 గంటలు కేటాయించారు. ఉదాహరణకు 6 గంటలకు మ్యాచ్ ఆపి మళ్లీ 8 గంటలకు ప్రారంభిస్తే ఓవర్ల తగ్గింపు ఉండదు.

పైన పేర్కొన్న విధంగా, ఓవర్లు 2 గంటల అదనపు సమయం తర్వాత మాత్రమే తగ్గించబడతాయి. అంటే, వర్షం కారణంగా మ్యాచ్‌కు అంతరాయం కలిగితే అదనంగా 2 గంటల పాటు ఓవర్‌లను కట్ చేయరు. ఆ తర్వాత ప్రతి 5 నిమిషాలకు ఒక ఓవర్ కట్ అవుతుంది.

సెమీఫైనల్ మ్యాచ్‌లో ఫలితాన్ని నిర్ణయించడానికి రెండు జట్లూ కనీసం 20 ఓవర్లు ఆడాలి. అదేంటంటే.. తొలి ఇన్నింగ్స్ తర్వాత వర్షం కారణంగా మ్యాచ్ ఆగిపోతే.. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన జట్టు డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం ఫలితాన్ని నిర్ణయించాలంటే కనీసం 20 ఓవర్లు ఆడాల్సి ఉంటుంది.

సెమీఫైనల్ మ్యాచ్ పూర్తిగా వర్షం పడి, రిజర్వ్ డే రోజు కూడా మ్యాచ్ పూర్తి చేయలేకపోతే, పాయింట్ల పట్టికలో అత్యధిక పాయింట్లు సాధించిన జట్టు విజేతగా ప్రకటించనున్నారు. ఉదాహరణకు భారత్‌న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన సెమీ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయితే, అగ్రస్థానంలో ఉన్న భారత్ ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది.

# ఎన్నికల వరకే హామీలు ఎన్నికలు తర్వాత?

**- కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు కల్లి బుల్లి మాటలు ఎవరు నమ్మొద్దు.. - మీ అందరి అండదండలతోనే ఈ అవకాశం వచ్చింది.. - ఎంపీపీగా చేసిన అభివృద్ధి పోరాటాలు చూసి అధిష్టానం టికెట్ కేటాయించింది.. - రోడ్లు, డంపింగ్ యార్డ్, డ్రైనేజీ, స్మశాన వాటిక, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి.. పార్టీ కార్యాలయాలు ప్రారంభించిన - బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

✍ జయభేరి, ఘట్ కేసర్ :

మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండల్ ఏదులాబాద్, మరిపెల్లిగూడ గ్రామంలో మండల అధ్యక్షులు ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షులు కుమార్, భాస్కర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మన ప్రియతమ నాయకుడు మేడ్చల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీ ఆండాళ్ మన్నారు రంగనాయక స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రచారంని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మీ అందరి అండదండలతోనే ఈ అవకాశం వచ్చిందని మరి ఇప్పుడు ఏం చేద్దాం ఘట్కేసర్ ఎంపీపీగా నాలుగు సంవత్సరాలు చేసిన అభివృద్ధి పోరాటాలు చూసి అధిష్టానం టికెట్ కేటాయించిందని మీ అందరూ మీ బిడ్డను కుల మతాలకు, పార్టీలతీతలకు అతీతంగా ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత మీదేనని ఏదులాబాద్, మర్రిపల్లిగూడ,లో





గ్రామపంచాయతీలు, రోడ్లు, డంపింగ్ యార్డ్, డ్రైనేజీ, స్మశాన వాటిక పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరిగిందని. ఇతర పార్టీ నాయకులు కళ్ళుబుల్లి మాటలు చెప్పి మభ్యపెడతారని ఎవరో నమ్మకుండా బిజెపి కమలం పువ్వుకు గుర్తుకు ఓటేసి ధర్మాన్ని గెలిపించాలని మీడియా ద్వారా తెలియజేశారు.





బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో యాదవులు అత్యంత వైభవంగా నిర్వహించే సదర్ ఉత్సవాలలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని సదర్ విశిష్టతను తెలియచేసారు.

✍ జయభేరి, మేడిపల్లి :

# ఎన్నికలప్పుడు వచ్చే వ్యక్తిని కాదు

**- మధ్యలో నే ఉండే మీ బిడ్డను.. - బిఆర్ఎస్,కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు అవినీతికి మాత్రమే పోటీ పడుతున్నారు.. - ఎన్నికల వరకే హామీలు,డబ్బులు ఆశ చూపించి ఓట్లు అడుగుతారు**

✍ జయభేరి, ఘట్ కేసర్ :

ప్రజలు బాగుపడాలంటే బిజెపికి ఓటు వేయాలే ఎన్నికలప్పుడు వచ్చే వ్యక్తిని కాదని ఎల్లప్పుడూ మీ మధ్యలో నే ఉండే మీ బిడ్డ సుదర్శన్ రెడ్డిను గెలిపించాలని మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ పిలుపు నిచ్చారు. మేడ్చల్ పట్టణం, ఎల్లంపేట గ్రామంలో పార్టీ కార్యాలయాలు ప్రారంభించి బీజేపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతు తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామాకాలు వస్తాయని,





దీంతో పేదలు, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఆశించాం కానీ కేసీఆర్ కుటుంబంలోనే వెలుగులు నిండాయని ఆరో పించారు. బీఆర్ఎస్ కు ఓటేయ్యకుంటే ప్రభుత్వ పథకా లైన పించన్లు, డబుల్ బెడ్రూంలు ఇవ్వమని బీఆర్ఎస్ నాయకులు బెదిరిస్తున్నారని.బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు అవినీతికి మాత్రమే పోటీ పడుతున్నారని అభివృద్ధి కొరకు పాటుపడరని ఎన్నికల వరకే హామీలు, డబ్బు వాస చూపించి ఓట్లు అడుగుతున్నారని.తనపై ఏ ఒక్క తప్పుడు ఆరోపణ లేదని ప్రజలు బాగుపడాలంటే బిజెపికి ఓటు వేయాలని మీడియా ద్వారా పిలుపునిచ్చారు



మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ బిజెపి పార్టీ కార్యాలయంలో పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్ అధ్యక్షతన బిజెపి మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో 50 మంది యువతను మేడ్చల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి యువకులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

✍ జయభేరి, ఘట్ కేసర్

# టపాసులు టర్నోవర్ 6700 కోట్లు



✍ జయభేరి, చెన్నై, నవంబర్ 13 :

దీపావళి అనగానే ముందుగా ప్రస్తావన కొచ్చేది టపాసులు. చిన్న, పెద్దా, ఆ మతం ఈ మతం అన్న తేడా లేకుండా టపాసులు కాల్చి సరదాగా గడపడం ఆనవాయితీ. టపాసులు ఏడాదిలో ఒక్కసారి ఒకటి రెండు గంటల్లోపు కాల్చేసి అంతటితో సరదా తీరిపోతుంది. కానీ ఏడాదిలో ఒక్కరోజు పండుగ కోసం 11 నెలల పాటు లక్షలాది మంది కార్మికుల శ్రమ, వేల కోట్ల టర్నోవర్ ఉంటుంది. దేశంలో అతిపెద్ద బాణసంచా పరిశ్రమ తమిళనాడు లోని శివకాశి కేంద్రంగా నడుస్తోంది.శివకాశి.. భారతదేశంలో మూడు కాశీలు ఉన్నాయి. ఉత్తరాదిన ఉన్న వారణసిగా పిలిచే కాశీ ఒకటైతే, దక్షిణాదిన టెన్ కాశి, శివకాశి. 1400 ఏట ఇక్కడ కాశి నుంచి శివలింగాన్ని తీసుకొచ్చి శివన్ ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ శతాబ్దం క్రితం కరువు విలయతాండవం ఆడుతున్న రోజుల్లో అక్కడనున్న వ్యాపారులు బాణసంచా పరిశ్రమను ప్రారంభించారు. తొలుత స్టార్ మ్యాచ్ బాక్స్ సంస్థ పేరుతో అగ్గిపెట్టెలు తయారీ మొదలుపెట్టారు. ప్రతీ ఏటా ఒక్కో సంస్థ పెరుగుతూ 650కి పైగా బాణసంచా పరిశ్రమలు ఏర్పడ్డాయి.ఇక అనుమతులు లేకుండా నడుస్తున్న పరిశ్రమల సంఖ్య నాలుగు వందలకు పైమాటే. దీపావళి జరిగే నెల రోజుల ముందు ఉత్పత్తి జరగదు. దీపావళి పండుగ అయిన వారం రోజుల తర్వాత మళ్లీ పరిశ్రమలు ఉత్పత్తులను మొదలుపెడతాయి. ఏడాదిలో 11 నెలల పాటు టపాసుల తయారీ జరుగుతూనే ఉంటుంది. శివకాశి పరిసర ప్రాంతాల్లో ఉన్న వెయ్యికి పైగా పరాశ్రమల్లో 3 లక్షల మంది ఉపాధి పొందితున్నారు. శివకాశి పరిసరాల్లో ఉన్న సుమారు 60 గ్రామాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలతో కేవలం ఈ పరిశ్రమల మీదే ఆధారపడి జీవిస్తుంటారు.ఇంతమంది పనిచేసే బాణసంచా శివకాశి మార్కెట్ 2022 టర్నోవర్ ఎంతో తెలుసా.. అక్షరాలా 6 వేల కోట్లు ఈ ఏడాది 6700 కోట్లుగా లెక్క తేలింది. కోవిడ్ కారణంగా గత మూడేళ్లు నష్టాలను చూసిన శివకాశి ఇండస్ట్రీ ఇప్పుడిప్పుడే ఊపందుకుంటోంది. ఇది ఏడాది పొడవునా జరిగే చిల్లర వ్యాపారంగా స్థానిక పరిశ్రమ నిర్వాహకులు చెబుతుంటారు.ఇక అక్కడ తయారై దేశం నలుమూలల తరలించేందుకు ట్రాన్స్పోర్ట్, దీపావళి సందర్భంగా మార్కెట్లో అమ్మకాలు.. ఆ టర్నోవర్ రెండింతలు దాటుతుంది. ఉదాహరణకు ఎమ్ఆర్పీ ధరతో పోలిస్తే శివకాశిలో ఒక టపాసు ధర పదింతలు తక్కువ , 50 mrp అయితే అక్కడ 5 రూపాయలకే విక్రయిస్తారు. సో ఈ లెక్కన దీవాలి టపాసుల టర్నోవర్ ఏ స్థాయిలో ఉందో చెప్పక్కర్లేదు.

# లక్ష్మన్నకు అండగా నిలిచిన గౌడన్నలు

**జయభేరి, ఉప్పల్ :**

చిలుకానగర్ డివిజన్, నోవా బ్యాంకెట్ హాల్ లో నెర్ధం భాస్కర్ గౌడ్ అద్వర్యంలో నిర్వహించిన గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి విచ్చేసి, బహుజన వీరుడు సర్వాయి పాపన్నకు ఘనంగా నివాళుర్పించారు. ఈ నేపథ్యంలో గౌడ సోదరుల సమస్యలన్నీ ఓపికగా అడిగి తెలుసుకుంటు వాటికి తగిన హామీలను ఇవ్వడంతో హర్షం వ్యక్తం



చేసిన గౌడ సోదరులు, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రేపు ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత, నా దృష్టికి తీసుకు వచ్చిన టువంటి సమస్యలన్నీ దగ్గరుండి పరిష్కరిస్తాను. గౌడ సోదరుల అడిగినట్లుగా ఎల్లమ్మ దేవాలయం, కంఠ మహేశ్వర స్వామి దేవాలయంతో పాటు గౌడ సంక్షేమ భవనం నిర్మాణానికి కృషి చేస్తాను. అర్హులైనటువంటి గౌడ కులస్తులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని అందేలా కృషి చేస్తాను. మా బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా మీ అందరికీ ఎల్లవేళలా సేవ కార్యక్రమాలు, సహాయసహకారాలు అందిస్తునే ఉంటానన్నారు. మీరు కోరినవన్ని





జరగాలంటే ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో అధ్యక్షులు, గజ్జెల సత్యరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఉప్పల్ పల్లె రాజ్ కుమార్ గౌడ్, సీసా నాగరాజ్ గౌడ్, ఐలి వెంకన్న గౌడ్, అంజయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బుత్కూరి నవీన్ గౌడ్, కిషన్ గౌడ్, కొయ్యడ, ప్రసాద్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భాస్కర్ గౌడ్, సాయి గౌడ్, రజినీకాంత్ గౌడ్, హేమలత గౌడ్, గోదా సత్తయ్య గౌడ్, రమేష్ గౌడ్, బాలరాజ్ గౌడ్, రవీందర్ గౌడ్, లింగయ్య గౌడ్, సుదర్శన్ గౌడ్, విష్ణు గౌడ్, ఆనంద్ గౌడ్, యాకయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బిఎల్ఆర్ గెలవాలని బలంగా కోరుకుంటున్న వి.ఎన్.రెడ్డి నగర్

**జయభేరి, కాప్రా :**

చర్లపల్లి డివిజన్, కుషాయిగూడ, వి.ఎన్.రెడ్డి నగర్ కాలని రెసిడెన్సీ వెల్ఫేర్ అసోషియేషన్ వారు, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను చూసి ఆకర్షితులై... ఉప్పల్ నియోజకవర్గంలో నిత్యం పేదలకు అండగా ఉంటూ, బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా అందరిని అన్నిరకాలుగా ఆదుకుంటున్న బండారి లక్ష్మారెడ్డి లాంటి గొప్ప మనసున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే గా ఉంటె మంచి అభవృద్ధి జరుగుతుందని బలంగా నమ్ముతూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యంత భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సమావేశంలో కాలనీ ప్రసిడెంట్ సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ లక్ష్మి నారాయణ, వాసుదేవ రెడ్డి, హన్మంత్ రెడ్డి, బాల్ రెడ్డి, బుచ్చి రెడ్డి, సూర్య భగవాన్, రామ్ చందర్, వెంకట్రావు, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కనకరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లో చేరిన గజ్జుల నవీన్ రెడ్డి

**జయభేరి, నాచారం:**

కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని, పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, మేనిఫెస్టో చూసి ఆకర్షితులై, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జుల నవీన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి, బిఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇన్చార్జి రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర అర్ధిక మరియు వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు, గజ్జుల నవీన్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



# మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా..

**జయభేరి, నాంపల్లి :**

నాంపల్లి అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పూర్తిస్థాయి దర్యాపునకు ఆదేశించారు. నాంపల్లిలోని ఓ భవనంలో అగ్నిప్రమాదం జరిగి తొమ్మిది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి కేటీఆర్ అగ్ని ప్రమాదం జరిగిన సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఘటనపై మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులు, స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మృతులకు సంతాపం తెలిపి.. బాధిత కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అస్వస్థతకు గురైన వారికి ఉస్మానియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తామని పేర్కొన్నారు. అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తామన్నారు. ప్రమాదంలో ఆస్తి నష్టపోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆరు నెలల కింద అగ్ని ప్రమాదాలపై సేఫ్టీ ఆడిట్ కింద ఎంక్వైరీ చేయించామని.. ఇప్పుడేం జరిగిందో నివేదిక ద్వారా తెలుసుకుంటామన్నారు. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో నాంపల్లి బజార్‌ఘాట్ ఏరియాలోని ఓ భవనంలోని గ్యారేజీలో రిపేరు చేస్తున్న సమయంలో మంటలు చెలరేగాయి. గ్యారేజీ సమీపంలో రసాయనాల డ్రమ్ములకు మంటలు అంటుకొని భవనంపై వరకు విస్తరించాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి గాయాలవగా.. పలువురు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఎన్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# కాంక్రీట్ ఒపాజో అప్పట్స్ సమావేశంలో పాల్గొన్న బిఎల్ఆర్

**జయభేరి, నాచారం:**



నాచారం డివిజన్, కాంక్రీట్ ఒపెజో రెసిడెన్సి వారు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కాంక్రీట్ ఒపెజో రెసిడెన్సి వారు స్పందిస్తూ... బండారి లక్ష్మారెడ్డి లాంటి నిజమైన ప్రజా సేవకుడు ఉప్పల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షిస్తూ కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరయేండ్లలో చేసిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను స్పష్టంగా వివరిస్తూ, కేసీఆర్ నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్ స్కై వాక్, శిల్పారామం, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ. వైకుంఠ ధామాలతో పాటు జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, మరింత అభవృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపియ్యాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, నాచారం గ్రేటర్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్, డివిజన్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, కాంక్రీట్ ఓపాజో రెసిడెన్సి అధ్యక్షులు నరసింహ, శరత్ గుప్తా, ప్రధాన కార్యదర్శి అరవింద్, రమేష్ రెడ్డి, శ్రీధర్, కిషోర్, ఒప్పన్, సునీల్ గౌడ్, మేడల మల్లికార్జున్ గౌడ్, పలువురు రెసిడెన్సి వాసులు పాల్గొన్నారు.





# అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీకే పట్టం కడుతాం

**జయభేరి, కాప్రా :**

కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని బలంగా నమ్ముతూ, ఏ.ఎస్.రావు నగర్ డివిజన్, పల్లె ప్యారడైజ్ కాలనీ ప్రెసిడెంట్ దన్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో, కాలనీ వాసులందరూ కలిసి, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామంటు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, సాయి రెడ్డి గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ కు మద్దతు తెలిపిన కమ్మ సంఘం

**జయభేరి, మీర్ పేట్:**

మీర్ పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, గడ్డిపాటి వెంకటేశ్వర రావు (చిన్న), శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్మ సంఘం వారు నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో గడ్డిపాటి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. వ్యక్తిగతంగా ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా తక్షణమే స్పందించి, అక్కడికక్కడే పరిష్కరించే గొప్ప మనసున్న వ్యక్తి, ఉప్పల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉంటే అందరికి మంచి జరుగుతుందని బలంగా నమ్ముతూ, కమ్మ సంఘ సభ్యులందరూ కలిసి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బండారి



లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అన్యాయంగా అరెస్ట్ చేశారని, గతంలో మీడియా ముఖంగా 3 సార్లు ఖండించానని గుర్తుచేశారు.

కేసీఅర్ కమ్మ సామాజిక వర్గ అభివృద్ధికి కృషి చేస్తూ, కమ్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో, హైటెక్ సిటీ, ఖానాగూడ ప్రాంతంలో తెలంగాణ కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య వారికి దాదాపు 300 కోట్లు విలువ చేసే 5 ఎకరాల స్థలాన్ని కేటాయించారని గుర్తుచేశారు.

తెలంగాణలో కేసీఅర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి మీ కళ్లముందే ఉందంటు, అభివృద్ధి చేసిన పార్టీకి పట్టం కట్టాలంటు, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ పార్టీనీ భారీ మెజారిటీతో గెలిపియ్యాలని అభ్యర్థించారు.



# సీపీఎం ఓటు.. ఎవరికి చేటు

**జయభేరి, ఖమ్మం, నవంబర్ 13 :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎలాగూ ఓడిపోతుంది, అందులోనూ ఖమ్మం జిల్లాలో మొదట ఓడిపోయేది సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అని రాసిపెట్టుకోవాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఓడిపోయే సీట్లలో మొట్టమొదటిది మధిరనే అని, తాము సీపీఎంతో పొత్తు ఎందుకు పెట్టుకోలేదు అని భట్టి బాధపడతారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము తమ్మినేనితో పొత్తు ఎందుకు పెట్టుకోలేదు అని కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకుంటుంది, అయ్యో తప్పు చేశామని భట్టి సైతం అనుకుంటారు. పొత్తులు సక్సెస్ అయితే తాను మరోసారి గెలిచి, సీఎల్పీనో లేక సీఎంనో అయ్యేవాడినో అని భట్టి బాధ పడతారంటూ సీపీఎం అగ్రనేత సంచలనానికి తెరతీశారుతెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి బరిలోకి దిగాలని సీపీఎం భావించింది. ఓవైపు బీఆర్ఎస్ పార్టీది అహంకార ధోరణి, సీఎం కేసీఆర్ కుటుంబ పాలనతో ప్రజల్లో అసంతృప్తి పెరిగిందన్నారు. కేసీఆర్ కమ్యూనిస్టులపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ తో పొత్తు కోసం సీపీఎం ప్రయత్నించింది. సీపీఎం, సీపీఐ కలిసి పోటీ చేస్తామని భావించాం, అదే సమయంలో కాంగ్రెస్ పొత్తులకు ఆహ్వానించింది. చివరకు తమ స్నేహాన్ని వదులుకుని కాంగ్రెస్ పెద్ద తప్పు చేసిందని, ఎన్నికల తరువాత అందుకు మూల్యం చెల్లించుకుంటుందని తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు.కేసీఆర్ ప్రధాని మోదీకి భయపడి తమను దూరం చేసుకున్నారని షాకింగ్ న్యూస్ చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ విషయానికొస్తే ఖమ్మంలో సీటు లేకుండా పొత్తు సాధ్యమా అని ప్రశ్నించారు. త్రిపురలో తమ సిట్టింగ్ సీటును పీసీసీకి వదిలేశామని, రాష్ట్రంలో కాంగ్రెస్ మాత్రం మాకోసం త్యాగం చేయలేదన్నారు. పొంగులేటి ఉన్నారని పాలేరు ఇవ్వలేదు. వైరా, మిర్యాలగూడ సీట్లు ఇస్తామని చెప్పి.. చివరికి మిర్యాలగూడ ఒక్కటేనని కాంగ్రెస్ చెప్పడంతో పొత్తుకుదరదని తేల్చేశామన్నారు తమ్మినేని.

# లక్ష్మి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

**జయభేరి, గోరుకొత్తపల్లి :**

గోరుకొత్తపల్లి గ్రామానికి చెందిన మెండు లక్ష్మి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జాతీయ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్. జయశంకర్ జిల్లా గోరుకొత్తపల్లి మండలం అదే గ్రామానికి చెందిన మెండు లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తేదీ 12 11 20 23 ఆదివారం రోజున చనిపోవడం జరిగింది. అందుకుగాను సోమవారం జాతీయ మాల మానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ హాజరై మృతి చెందిన మెండు లక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరి కొత్తపల్లి మండల అధ్యక్షులు పసుల రాకేష్, మాల కుల బాంధవులు తదితరులు పాల్గొనడం జరిగింది.





# బిఎల్ఆర్ కు మద్దతిచ్చిన బృందావన్ కాలనీ

**జయభేరి, కాప్రా :**

కేసీఅర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్, బిజెపి నాయకులు అమలుకాని హామీలిస్తూ తెలంగాణను ఆగం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ, వారి మాయమాటలు నమ్మబోమంటూ... పేద ప్రజలకు నిత్యం సేవ చేసే బండారి లక్ష్మారెడ్డి లాంటి ప్రజా సేవకుడు ఉప్పల్ నియోజకవర్గానికి అవసరమని తెలుపుతూ, ఏ.ఎస్.రావు నగర్ డివిజన్, బృందావన్ కాలనీ వాసులు, ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బిఅర్ఎస్, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.



# ప్రమాదవశాత్తు షాపులో మంటలు



**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పీస్ పరిధిలోని బాలాజీ హిల్స్ లో అగ్నిప్రమాదం... దీపావళి సందర్బంగా బుక్ స్టాల్ లో దీపం వెలిగించి షాప్ మూసివేసి వెళ్లగా ప్రమాదవశాత్తు షాపులో మంటలు అంటుకొని షాప్ దగ్ధం అయ్యింది పక్కనే ఉన్న టైలర్ షాప్ లోకి కూడ మంటలు వ్యాపించి రెండు షాప్ లు దగ్ధం అయ్యాయి. ఫైర్ ఇంజన్ వచ్చి మంటల నీ అదుపులోకి తీసుకొచ్చారు. దాదాపు మూడు లక్షల ఆస్థి నష్టం జరగోచ్చు అని తెలుస్తుంది. పండుగ రోజు షాప్ దగ్ధం కావడంతో తమకు దిక్కెవరని టైలర్ షాప్ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## బండారి లక్ష్మారెడ్డికి భారీగా పెరుగుతున్న ఓటు బలం

**జయభేరి, చర్లపల్లి:**

చర్లపల్లి డివిజన్, నాగార్జున నగర్ కాలనీకి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని, కాలని అధ్యక్షులు బండి నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, కాలనీ వాసులు, మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూనే, తమ కాలనీలో ఉన్న సమస్య లన్నీ బండారి లక్ష్మా రెడ్డికి విన్నవించారు. వారి సమస్యలన్నీ ఓపికగా విన్నటువంటి బండారి లక్ష్మారెడ్డి రేపు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, మీ కాలనీకి నాతోపాటు అధికారుల్ని తీసుకొచ్చి దగ్గరుండి డ్రైనేజీ, రోడ్లు,పార్క్ డెవల ప్మెంట్, సీసీ కెమెరాల ఏర్పాటు చేపిస్తానని, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు డప్పు గిరిబాబు, సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రఫీ, కాలనీ జనరల్ సెక్రెటరీ అప్పారావు, ట్రెజరర్ వెంకటేష్ , వైస్ ప్రెసిడెంట్ తోట వెంకన్న, విజయభాస్కర్, జాయింట్ సెక్రెటరీ విష్ణు సాయి ప్రసాద్, జగన్మోహన్ రెడ్డి, కాలనీ డైరెక్టర్ తిరుపతి యాదవ్, కాలనీ అడ్వైజర్స్ పిట్టల నాగరాజు గారు కృష్ణ, కాలనీవాసులు లక్ష్మీకాంతయ్య, చిత్తయ్య , కరుణా కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, సయ్యద్ సాదిక్, బాలు, యాదగిరి, విమల, కాలనీవాసులు పాల్గొన్నారు.





## బండారి లక్ష్మారెడ్డి సంపూర్ణ మద్దతు

**జయభేరి, కాప్రా :**

ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ లోని శ్రీ తిరుమల హార్మోని అపార్ట్మెంట్స్ కి విచ్చేసిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి నీ, కాలనీ ప్రెసిడెంట్ చరణ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాలనీ వాసులు, పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో కెసిఆర్ నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందిందంటూ మరింత అభివృద్ధి చెందాలంటే, బండారి లక్ష్మారెడ్డి లాంటి నిత్యం పేద ప్రజల కోసం ఆరా టపతూ, అత్యవసర పరిస్థితుల్లో వెళ్ళిన వారిని ఆదుకునే గొప్ప మనసున్న వ్యక్తి, తమ ఉప్పల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రావాలని బలంగా కోరుకుంటూ... ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డినీ గెలిపిస్తామంటూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, విష్ణు, సుబ్బారావు, మురళి పంతులు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.





## పూడూర్ లో ఘనంగా సదర్ వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**

మండలంలోని పూడూర్ గ్రామంలో సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి.దీపావళి సందర్భంగా యాదవులు గ్రామంలో సదర్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. యాదవులు తమ పాడిపశువులకు, దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.యాదవ సంఘం, గ్రామ సర్పంచ్ బాబుయాదవ్, ఉపసర్పంచ్ వెంకటేశ్, సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన సదర్ వేడుకల్లో భాగంగా యాదవులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి గ్రామంలోని మల్ల న్న ఆలయంలో పూజల అనంతరం గ్రామంలో ఊరేగించారు. వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి సోదరుడు గోపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కరాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానందయాదవ్, పెద్ద గొల్ల ఎల్లంబాయి యాదవులను, దున్నపోతులను సత్కరించారు. అనంతరం నిర్వహించిన దున్న పోతుల విన్యాసాలు అందరికి ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకలు మధుకర్ యాదవ్, శంకర్, నారెడ్డి శ్రీధర్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీకాంత్, శశికుమార్ యాదవ్, హన్మంత్ రెడ్డి, మాణిక్యం, గ్రామ నాయకులు పోచయ్య,సత్తిరెడ్డి, కోల్ల వెంకటేశ్, దుందిగళ్ల శంకర్, రేగు నాగేశ్,నీరుడి దేవేందర్, బాబు, నాగరాజు గ్రామసులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి ఓటమి భయంతోనే కేటీఆర్ తో సమావేశం

- బీఆర్ఎస్ పార్టీ నేతలకు వక్ఫ్ బోర్డు భూమి సమస్య ఇప్పుడు గుర్తుకు వచ్చిందా
- ఎన్నికలున్నాయనే హడావుడి ఆర్భాటాలు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిషేదం ఎత్తివేస్తాం
- జేఏసీ ప్రతినిధులకు భరోసా ఇచ్చిన - టీ.పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

గత నాలుగు సంవత్సరాల నుండి బోడుప్పల్ కార్పొరే షన్, ఇతర ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న వక్ఫ్ సమస్యకు పరిష్కారం చూపడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి విఫలమయ్యారని టీ.పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బోడుప్పల్ కార్పొ రేషన్ లో వక్ఫ్ సమస్యపై జేఏసీ ప్రతినిధులు మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన సందర్భంగా అయన పై విధంగా స్పందించారు.ఎన్నికలున్నాయి కాబట్టే హడావుడిగా కేటీఆర్,మల్లారెడ్డి లు జేఏసీ ప్రతినిధులను పిలిపించు కోని సమావేశం ఏర్పాటు చేశారని గత నాలుగు సంవ త్సరాల నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఏనాడూ సమస్యపై స్పందించని కేటీఆర్, మల్లారెడ్డి ఓడిపోతారనే వక్ఫ్ సమస్యపై మభ్యపెట్టే పనికి సిద్ధ మయ్యారని వాపోయారు.బీఆర్ఎస్ పార్టీ బూటకపు మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపు తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,జేఏసీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ప్రతినిధులు పాల్గొన్నారు



## ఓటరన్నా ఆలోచన చేయాలన్నా

### వెలుగు నింపే బిఆర్ఎస్ ఉండాలా..? చీకట్లు నింపే కాంగ్రెస్ కావాలా...? - మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కుటుంబం వ్యవసాయం చేసిన కుటుంబమా అని పీర్జాదిగూడా మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. పీర్జాది గూడలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాల కేసీఆర్ పరిపాలనలో రైతులు కరెంట్ కు ఏనాడు బాధపడలేదు. వ్యవ సాయానికి మూడు గంటల కరెంట్ సరిపోతుం ది అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. ఒకప్పుడు కరెంట్ లేక రైతుల భూములు భీడు భూములుగా మరెవి. కానీ నేడు సేంట్ భూమి కాళీ లేకుండా పచ్చని పంట పొలాలతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. కరెంట్ కావాలంటే కేసీఆర్ కు ఓటువేయండి.కరెంట్ మూడు గంటలే కావాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయండి అన్నారు. దరణిలో లోపాలు ఉన్నాయి అని అసత్య ప్రచారాలు చేస్తున్న పార్టీలను ఓడించాలి. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని కోరారు.



## ఎగిరేది గులాబీ జెండానే

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్13:**

తెలంగాణ అసంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవ ర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి ఓటు వేస్తామని శామీర్ పేట్ మండలంలోని ఎరుకల సంఘం నాయకులు సోమవారం ఏకగ్రీవ తీర్మాణం చేశారు. శామీర్ పేట్ మండల జెడ్పీటీసీ అనిత లాలయ్య, శామీర్ పేట్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ ల ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చామకూర మహేందర్ రెడ్డి సమక్షంలో ఉమ్మడి శామీర్ పేట్ మండల ఎరుకల సంఘం నాయకులు, సంట్రీంగ్ సంఘం నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మళ్లి బీఆ ర్ఎస్ ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, మేడ్చల్ నియో జకవర్గం నుండి చామకూర మల్లారెడ్డి భారీ మెజా ర్టీతో గెలువబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.రాములు, సాయికుమార్, లక్ష్మణ్, యాదగిరి, వెంకటేష్, సాయిదేవ్, నగేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ లో పార్టీలో చేరికలు

**జయభేరి, శామీర్ పేట్, నవంబర్13:**

శామీర్ పేట్ మండలం అలియాబాద్ గ్రామం లోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ కుమార్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎ స్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు గనుకే బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు పెరుగుతున్నాయన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి, మేడ్చల్ ని యోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చెప్పె మాయమాటలను ప్రజలు నమ్మవద్దని, బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృ ద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు రాజు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్, వెంకటేష్, స్వామి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





**మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వ ర్యంలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి విచ్చేసి పోచారం మున్సిపల్ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు తరుణ్ నాయక్ తో రిబ్బన్ కట్ చెప్పించి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచలోనే మన దేశం నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచామని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం అమలు చే స్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.**

**జయభేరి, ఘట్ కేసర్**

## మేడ్చల్ లో భారీ విజయం కాంగ్రెస్ పార్టీదే



**జయభేరి, శామీర్ పేట్, నవంబర్13:**

మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరిపల్లి, అంతాయిపల్లి, బిట్స్ కాలనీ, మందాయిపల్లి, సింగాయిపల్లి, హకింపేట్, పోతాయిపల్లి, ఎలిగెలగూడ, మల్లన్న కాలనీ, దేవరయాంజాల్, తూంకుంట ప్రాంతాల్లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తామన్న అభివృద్ధి, నోటి మాటకే పరిమితమైందని, చెప్పుడు తప్ప.. చేసేదేమి లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కర్ర కాల్చి వాత పెట్టాలని అన్నారు. మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి చేయడం పక్కన పెట్టి భూ కబ్జాలకు పాల్పడుతూ తన ఆస్తులను పెంచుకున్నారని తెలిపారు. మల్లారెడ్డి తన కాలేజ్ విద్యార్థులను, టీచర్లను ఉపయోగించి ఓటర్లనుకు డబ్బులు పంచిపెడుతూ రాజకీయాన్ని అవినీతిపరం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికుట్రలు పన్నినా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కాయమని, మేడ్చల్ నుండి కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలువబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్. గౌడ్, తూంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం



**జయభేరి, శామీర్ పేట్, నవంబర్13:**


శామీర్ పేట్ మండలం అలియాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంఠం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అలియాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి,అనంతరం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గా, మంత్రిగా మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని, ఈ సారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఎన్నికల తర్వాత మల్లారెడ్డి పూలు, పాలు అమ్ముకోవాల్సిందే అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ గెలుపునకు ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు , అలాగే గ్రామంలో భారీ ర్యాలీగా తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షులు వైఎస్ గౌడ్, బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మూడు చింతలపల్లి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మజీద్ పూర్ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, నాయకులు కంఠం కృష్ణారెడ్డి, ముజీబ్, బండి రాం రెడ్డి, ముద్దం సుధాకర్ రెడ్డి, శంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా కవి కాళోజి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ విజయవాడ బస్టాప్ వద్ద హోప్ స్వచ్ఛంద సేవా సమితి కార్యాలయంలో హోప్, సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవ స్థాపక అధ్యక్షులు దైద వెంకన్న అధ్యక్షతన ప్రజాకవి కాళోజి నారాయణరావు 21 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి రచయిత సామాజిక కార్యకర్త హమీద్ ఖాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాము అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజా కవి కాలోజీ తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు ఆయన రచనలు తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పినాయి. గొప్ప తెలంగాణ ఉద్యమకారుడు పుట్టుక నీది చావు



నీది బ్రతుకంతా దేశాన్ని చాటిచెప్పిన గొప్ప మార్గదర్శకుడు అని అన్నారు. హోప్ సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవ స్థాపక అధ్యక్షులు దైద వెంకన్న మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు గొప్ప రాజకీయవేత్త సామాజికవేత్త స్వతంత్ర సమరయోధుడు కవిగా రచయితగా ఆయన రచనలు తెలంగాణ సమాజానికి స్ఫూర్తినిచ్చాయి కళా ప్రపూర్ణ బిరుదును స్వీకరించినారు ప్రజల గొడవే నా గొడవ అని వెలుగెత్తు చాటిన గొప్ప మానవతావాది తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఆయన పేరు మీద కాలోజి వైద్య విద్య విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పినారు మనమందరం ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో భానుపురి సాహితి వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి ప్రముఖ కార్టూనిస్టు ఆర్టిస్టు సీరం శెట్టి ఆనందరావు వ్యాయామ ఉపాధ్యాయురాలు తన్నీరు ప్రమీల ఎమ్మార్పీఎస్ నాయకులు గ్యార కనకయ్య నజీర్ బాయ్ తలారి కిరిటి యాదవ్ ప్రముఖ టైలర్ కన్నె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మీ బిడ్డగా ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### పోలింగ్ బూత్ కమిటీ సమావేశం

జయభేరి, సూర్యాపేట :

చివ్వెంల మండలం స్థాయి బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికలు గెలవాలంటే బూత్ కమిటీల పనితీరు మెరుగుగా ఉండాలని అభిప్రాయపడ్డారు రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట గడ్డపై బహుజన జండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం. చివ్వెంల మండలం పాచ్చ నాయక్ తండ ధరావత్ కిరణ్ గారి ఆధ్వర్యంలో దాదాపు 200 మంది, మూన్య నాయక్ తండ పాండ్యా తండ ధరావత్ జ్యోతి ఆధ్వర్యంలో దాదాపు 200 మంది బహుజన్ సమాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని తీసుకున్నారు వారిని ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐలాపురం సర్పంచ్ బోడపట్ల సునీత శ్రీను , చివ్వెంల మండలం యూత్ స్థాయి కమిటీ సభ్యులు గడ్డం సైదులు, సుంకరబోయిన రాజు, చింతకాయల జానయ్య, దేశ బోయిన సురేష్, పచ్చిపాల నవీన్, బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







## బిఎస్పి లో భారీ చేరికలు

జయభేరి, సూర్యాపేట

సూర్యాపేట నియోజకవర్గం సూర్యాపేట పట్టణం లో 7,21,23,42,45 వార్డు చెందిన పలువురు బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజేపి పార్టీలకు రాజీనామా చేసి బహుజన్ సమాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని పొందారు. అదే కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షులు గండు నరసింహ BSP పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారిని వట్టె జానయ్య యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మీరపురం నాగమణి,దైద మల్లీశ్వరి, గట్టు నవిత పిడమర్తి రేణుక. కట్ట సుధాకర్, కంచర్ల మహేష్ పాలకూరి కృష్ణ,ముఖేష్, కుక్కడపు బిక్షం, దంతాల శేఖర్ ,కొప్పుల సందీప్, సంగిశెట్టి వెంకటేష్. MD ఇస్మాయిల్ మరికొంతమంది ముఖ్యులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇంచార్జి గండూరి కృపాకర్ , బాణాల విజయ్, కుంభం నాగరాజు, మాద్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలి

- సోషల్ మీడియా నందు అనుచిత వ్యాఖ్యలు, అనుచిత పోస్టింగ్ లు చేసిన వారిపై కేసులు నమోదు.
- సూర్యాపేట టౌన్, మునగాల పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు.
- పోస్ట్ చేసిన వారి మొబైల్స్, ల్యాప్ టాప్ లు సీజ్. అడ్మిన్ లపై కూడా చర్యలు.
- రాహుల్ హెగ్డే IPS, ఎస్పి సూర్యాపేట జిల్లా.

జయభేరి, సూర్యాపేట :

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళి జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుంది, సోషల్ మీడియా సైట్ల పై ప్రత్యేక నిఘా ఉంచాం, జిల్లా ఎన్నికల అధికారి, పోలీసు శాఖ అధ్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్ లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాము అని ఎస్పీ రాహుల్ హెగ్డే IPS తెలిపినారు. ఈ క్రమంలో వాట్సప్ గ్రూప్ ల నందు రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలను ఉద్దేశించి అనుచిత వాక్యలు, అనుచిత ఫోటోలు పెట్టినందుకు గాను సంభందిత బాధితుల పిర్యాదు మేరకు సూర్యాపేట పట్టణ PS నందు ఒక కేసు, కాంటేస్టింగ్ అభ్యర్థుల ను కించపరిచేలా ఇతరులను రెచ్చగొట్టేలా స్టేటస్ లో ఫోటోలు పెట్టినందుకు బాధితుల పిర్యాదు మేరకు మునగాల PS నందు మరో కేసులు నమోదు చేసియడం




జరిగినదని ఎస్పీ వెల్లడించారు. రెండు కేసులో మొబైల్ ఫోన్స్, ల్యాప్ టాప్ సీజ్ చేయడం జరిగినది. అలాగే వాట్సప్ అడ్మిన్ పై కూడా చర్యలు తీసుకోవడం జరిగినది అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు.

## జిల్లా పరిషత్ కార్యలయంలో సర్వ సభ్య సమావేశం

జయభేరి, సూర్యాపేట :

శగుజ్జా దీపికా యుగంధర్ రావు, చైర్ పర్సన్ జి.ప్ర.ప సూర్యాపేట అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరమునందు నిర్వహించ నైనది.

ఈ సమావేశం లో వివిధ శాఖలకు సంబంధించి ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి కి లోబడి సమీక్ష జరిగినది. చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యుత్ కు సంబంధించి లూస్ వైర్ లు , వంగిన, శిథిలవస్థలో ఉన్న స్తంభాలు ఎక్కడైతే గ్రామాలలో గుర్తించబడినవి ఉంటే పరిశీలన చేయించి సరి చేయించాలని విద్యుత్ అధికారులకు సూచించినారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా సంబంధిత శాఖాధికారులు చూడాలని కోరినారు.

PHC లు,పల్లె దవాఖాన లలో ప్రజలకు



ఆరోగ్య సేవల విషయం లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని క్షేత్ర స్థాయి అధికారులు తరచు వీటిని సందర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కి సూచించినారు. ఇట్టి సమావేశములో వైస్ పలువురు జిల్లా ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా అధికారులు హాజరు అయినారు .

## బహుజన రాజ్య స్థాపన కోసం ప్రాణం ఉన్నంతవరకు పోరాడుతా

### బీఎస్పీ సూర్యాపేట అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట మండలం లోని బాలెంల, ఆరెగూడెం, దాస్ తండా, లక్ష్మి తండా, రాజ్ నాయక్ తండా, లో ప్రచారం నిర్వహించిన బిఎస్పీ పార్టీ అభ్యర్థి వట్టేజానయ్యయాదవ్ గారి కుమారుడు వట్టే గణేష్ యాదవ్ గారు పాదయాత్రను నిర్వహించడం జరిగింది.. వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాంలోనే మనం బతుకులు మారతాయని, మనం హక్కులను మనం పూర్తిగా పొందుతామని, యువత భవిష్యత్తు బిఎస్పీ తోనే మారుతుంది అని వివరించారు ఏనుగు గుర్తును ఇంటిఇంటికి పరిచయం చేసారు వారి వెంట బూత్ కమిటీ సభ్యులు గ్రామ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.









## అభివృద్ధి జరగాలంటే స్థానిక అభ్యర్థిని గెలిపించండి

### పటేల్ లావణ్య రమేష్ రెడ్డి

జయభేరి, సూర్యాపేట :

దశాబ్దాల కాలంగా వలస పాలకులచే విసిగిన ఈ సూర్యాపేట ప్రజలు ఈసారి స్థానిక అభ్యర్థులు మాత్రమే అవకాశం కల్పించాలని ఆమె వేడుకున్నారు . కడ కడ రోడ్డులోని రాఘవేంద్ర హోటల్లో అందరినీ పలకరించి ఓటు అభ్యర్థించి సింహం గుర్తుకే ఓటు వేయాలని పటేల్ రమేష్ రెడ్డి స్థానిక అభ్యర్థిని అతని గెలుపు సూర్యాపేటకు మలుపు ఆమె అన్నారు. నేడు ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రతి మహిళకు బొట్టు పెట్టి స్థానికభ్యర్థికి మాత్రమే ఓటు వేయడానికి వేయాలని అప్రతించుకున్నారు.





## నా కొడుకును గెలిపించండి

### బహుజన్ సమాజ్ పార్టీ కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించిన వట్టె ఐలమ్మ యాదవ్

జయభేరి, సూర్యాపేట :

ఎలక్షన్ ప్రచారంలో భాగంగా బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మాతృమూర్తి వట్టె ఐలమ్మ యాదవ్ 2 వార్డు కుడకుడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు ఆశా కిరణం. నా కుమారుడు వట్టె జానయ్య యాదవ్ బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నందున భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవుదొడ్డి శ్రీకాంత్, గోటేటి మంగమ్మ రెండవ వార్డు ప్రజలు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దాం

జయభేరి, సూర్యాపేట :

కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెద్దిరెడ్డి రాజా నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనగాని రాంబాబు, నేరెళ్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దాం అని కార్యకర్తలంతా కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలనీ కోరారు.



## బడుగుల బతుకులు మారాలంటే బియస్పికేఓటెయ్యాలి

జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట మండలం లోని బాలెంల, ఆరెగూడెం, దాస్ తండా, లక్ష్మి తండా, రాజ్ నాయక్ తండా, లో ప్రచారం నిర్వహించిన బిఎస్పీ పార్టీ అభ్యర్థి వట్టేజానయ్యయాదవ్ కుమారుడు వట్టే గణేష్ యాదవ్ పాదయాత్రను నిర్వహించడం జరిగింది.. వారు మాట్లాడుతూ.. బహుజన రాజ్యాంలోనే మనం బతుకులు మారతాయని, మనం హక్కులను మనం పూర్తిగా పొందుతామని, యువత భవిష్యత్తు బిఎస్పీ తోనే మారుతుంది అని వివరించారు ఏనుగు గుర్తును ఇంటిఇంటికి పరిచయం చేసారు వారి వెంట బూత్ కమిటీ సభ్యులు గ్రామ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి jayabheridaily.com

# జిల్లాలో 30 నామినేషన్లు తిరస్కరణ

## 124 నామినేషన్లు చెల్లుబాటు.. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

జయభేరి, సూర్యాపేట :

జిల్లాలో ఈ నెల 3 నుండి 10 వరకు 154 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా 30 నామినేషన్లు (స్క్రూటినిలో) తిరస్కరించ బడ్డాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. హుజూర్ నగర్ నియోజక వర్గం నుండి 40 అభ్యర్థులకు గాను 5 తిరస్కరణ 35 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని తెలిపారు.



కోదాడ నియోజక వర్గం నుండి 39 అభ్యర్థులకు గాను 3 తిరస్కరణ 36 మంది నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని, సూర్యాపేట నియోజక వర్గం నుండి 42 అభ్యర్థులు నామినేషన్లు వేయగా 10 తిరస్కరణ 32 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని అన్నారు. తుంగతుర్తి నియోజక వర్గంలో 33 అభ్యర్థులు నామినేషన్లు వేయగా 12 తిరస్కరణ 21 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని అన్నారు.

జిల్లాలో మొత్తం 154 అభ్యర్థులు నామినేషన్లు వేయగా 30 నామినేషన్లు తిరస్కరణ అయ్యాయని అలాగే 124 అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటులో ఉన్నాయని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.



# బహుజనుల జీవితంలో దీపావళి వెలుగులు రావాలి

## శ్రీమతి ఒట్టే రేణుక జానయ్య యాదవ్ కౌన్సిలర్

జయభేరి, సూర్యాపేట :

చీకటి నిడిన బ్రతుకులకు వెలుగులతో నిండి ఉన్నాయని భ్రమను కల్పించే జీవితమే ఒక దీపావళి..! భారమైన బ్రతుకులు చెప్పలేని శరలు పడుతున్న బ్రతుకు పోరాటం చేస్తున్న చితికిన బ్రతుకులు గా ఉన్న బహుజనులను బాగుచేయని బధాబాబులాను బయటికి తరిమి రాజ్యాధికారం బహుజనులది అయినప్పుడే మాకు జీవితంలో వెలుగుల దీపావళి. అప్పుడు మా ఇండ్లు అవుతాయి. దీపాల శోభతో మెరిసేను ముంగిళ్ళు అవుతాయి అని బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య సతీమణి వట్టే రేణుక యాదవ్ అన్నారు.





# నూతన పట్టు వస్త్రాలంకరణ

## వేడుకకు హాజరైన వట్టె జానయ్య యాదవ్

జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామ వాస్తవ్యులు ఆరాల జనార్దన్ యాదవ్ శోభ గార్ల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బీఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆయన వెంట ఎలిజిబెత్ మామిడి ఉదయ్, రాజు తదితరులు పాల్గొన్నారు



# మీ కష్టసుఖాల్లో తోడుంటా నన్ను దీవించండి

జయభేరి, సూర్యాపేట :

రాష్ట్రం కోసం వందల సంవత్సరాలు కొట్లాడిన తెలంగాణ ప్రజలు చివరికి కెసిఆర్ మాటలు నమ్మి నీళ్లు నిధులు నియమకాలు అంటూ మాకను నమ్మబలితే కేవలం అతని నమ్మి ఉద్యమం సకలజనుల విద్యార్థుల తో ఉద్యమం దశాబ్ద కాలంగా నిర్వహిస్తే కేవలం నవమాత్రంగా నిమ్మరసం తాగి ఉద్యమం పేరిట శ్రీకాంత్ చారి లాంటి ఉద్యమకారులను బలి తీసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై పోరాడిన విద్యార్థుల ఆసరా తీసుకొని నేడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత నాటి ఉద్యమకారులను అవసరం కోసం వాడుకొని తెలంగాణ వచ్చిన తర్వాత దళిత ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మబలికి మహిళలకు కూడా మంత్రివర్గంలో చోటు ఇవ్వని ఈ ముఖ్యమంత్రి.



# 35 వ వార్డు నుంచి బిఎస్పి లో చేరికలు

జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట నియోజకవర్గం సూర్యాపేట పట్టణం 35వ వార్డు చర్చి కాంపౌండ్ కు చెందిన 50 మంది మహమ్మద్ అసిఫ్,ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గౌస్ ,సలీమ్, నేహా , ఆసిఫ్, పాషా, ముఖ్రమ్, నుర్జాహన్, ఆఫ్రీన్ లతోపాటు మరికొంతమంది బీఎస్పీ పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇంఛార్జి గండూరి కృపాకర్ ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, కుంభం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి 30 వేల కోట్ల అవినీతి బయట పెడతా

## బి ఎస్ పి అభ్యర్థి ఒట్టే జానయ్య యాదవ్.. చివ్వెంల మండలంలో జోరుగా ప్రచారం

జయభేరి, సూర్యాపేట

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో చివ్వెంల మండలం లోని వివిధ గ్రామాల్లో ప్రచారంలో భాగంగా పర్యటించిన బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సూర్యాపేటలో అభివృద్ధి పేరుతో 9 సంవత్సరాలలో 30వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని తెలిపారు. ఈ BRS ప్రభుత్వం నీళ్లు, నిధులు నియామకాలు, ఇంటికొ ఉద్యోగం అని నిరుద్యోగ యువతీ యువకులను నిండా ముంచింది అని పేర్కొన్నారు. గ్రూప్ 1, గ్రూప్2 నోటిఫికేషన్ రద్దు అవడం పేపర్ లీకేజీలు brs ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్యా అని తెలిపారు. అన్యాయాన్ని ప్రశ్నించినందుకు ఒక్కరోజులోనే నాపై 75 కేసులు పెట్టడం సిగ్గుచేటని పేర్కొన్నారు. జరగబోయే ఎన్నికల్లో బహుజన బిడ్డని ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో సుంకరబోయిన రాజు, గడ్డం సైదులు ,దేశబోయిన సురేష్, బోడుప్పట్ల శీను, చింతకాయల జానయ్య ,పచ్చిపాల నవీన్, చింతకాయల కృష్ణ ,నిమ్మనగోటి జానయ్య బీఎస్పీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జానన్నకు అన్నకు అండగా మేము

## 47వ వార్డు నుంచి చేరికలు

జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో సూర్యాపేట పట్టణంలోని 47 వ వార్డు వెంకన్న బావి చెందిన అక్బర్ మరియు మేఘ శ్యామ్ ఆధ్వర్యంలో సోమవారం బిజేపి పార్టీకి రాజీనామా చేసి బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారి సమక్షంలో bsp పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో యశ్వంత్ వివేక్ అభినయ్ అర్జున్ తరుణ్ మోహన్ ప్రదీప్ శ్రవణ్ తదితరులు పార్టీలో చేరారు







# బహు జనం జనసంద్రం జానన్న అన్నకోసం

జయభేరి, సూర్యాపేట :

సోమవారం పెన్ పహాడ్ మండల స్థాయి బూత్ కమిటీ సమావేశం లో పాల్గొన్న బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలు గెలవాలంటే బూత్ కమిటీల పనితీరు మెరుగుగా ఉండాలని అభిప్రాయపడ్డారు రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట గడ్డపై బహుజన జండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. బహుజనులంతా ఏకమై ఏనుగు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమం అనంతరం. పెన్ పహాడ్ మండలం నుంచి లింగాల, ముల్కపురం, గుడెపు కుంట తండా,అన్నారం, పెన్ పహాడ్, చిన్న సీతారాం తండ, దాదాపు 400 మంది బహుజన్ సమాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని తీసుకున్నారు వారిని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీల చేరిన వారిలో చిన్న సీతారాం తండా నుంచి బిఆర్ఎస్ 1వార్డ్ మెంబర్ బానోతు మల్సూర్, పెన్ పహాడ్ కాంగ్రెస్ పార్టీ10 వార్డు మెంబర్ సైదమ్మ , లింగయ్య, వివిధ గ్రామాల నుండి సతీష్, బిక్షం మధు నరేష్, విజయ్, కుమార్, విజయ్ చందు, ఉపేందర్,బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు నకరికంటి వెంకన్న, లక్కపాక సైదులు, జిల్లా నాయకులు ఆవుల అంజయ్య, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు నాగరాజు, శ్రావణ్ ,రాజేష్, ఒగ్గువెంకన్న, తదితరులు పాల్గొన్నారు.







# మహిళల అకౌంట్లలోకి 15 వేలు

జయభేరి, రాయ్ పూర్, నవంబర్13 :

న్నికల ముందు ఛత్తీస్గఢ్లోని కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించింది. ఇప్పటికే ఓ విడత పోలింగ్ పూర్తి కాగా నవంబర్ 17వ తేదీన రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలోనే ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్ ఈ ప్రకటన చేశారు. ఇటీవలే బీజేపీ ఛత్తీస్గఢ్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే వివాహిత మహిళలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని ఆ మేనిఫెస్టోలో ప్రస్తావించింది. ఈ క్రమంలోనే భూపేశ్ ఈ ప్రకటన చేశారు. దీపావళి సందర్భంగా ఈ శుభవార్త చెప్పారు. "దీపావళి పండుగ సందర్భంగా ఓ కీలక నిర్ణయం తీసుకున్నాం. మహిళల సాధికారత కోసం ఆ లక్ష్మి దేవి కటాక్షంతో కొత్త హామీ ఇస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చాక ఏటా మహిళలకు రూ.15వేల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించుకున్నాం. ఈ నగదు నేరుగా వాళ్ల ఖాతాల్లోకే వెళ్తుంది. ఛత్తీస్గఢ్ గృహ లక్ష్మి యోజన పథకం కింద ఈ సాయం అందిస్తాం" ఛత్తీస్గఢ్లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. నవంబర్ 7వ తేదీన 20 స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగిలిన 70 నియోజకవర్గాలకు నవంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. త్వరలో ఎన్నికలు జరగనున్న 5 రాష్ట్రాలలో ఛత్తీస్గఢ్ ఒకటి. ఛత్తీస్గఢ్లో అధికార కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ ఉండనుంది. అయితే కాంగ్రెస్ స్వల్ప మెజార్టీతో మరోసారి అధికారంలోకి రానుంది. కానీ కాంగ్రెస్ సీట్లు కోల్పోగా, బీజేపీ బలోపేతం కానుందని తాజా సర్వేలో తేలింది. ఛత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికలపై లో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఛత్తీస్గఢ్లో మొత్తంగా 90 అసెంబ్లీ స్థానాలుడగా.. ఇందులో అధికార కాంగ్రెస్కి 45 51 సీట్లు రాగా, ప్రతిపక్ష బీజేపీకి 36 నుంచి గరిష్టంగా 42 స్థానాలు వస్తాయని తాజా ఒపీనియన్ పోల్ వెల్లడించింది. మ్యాజిక్ ఫిగర్ 46 సీట్లు అంటే.. ఛత్తీస్ గఢ్ ల మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉందని సర్వే చెబుతోంది. సెంట్రల్ ఛత్తీస్ గఢ్ లో 64 అసెంబ్లీ స్థానాలుండగా.. ఈ రీజియన్ లో కాంగ్రెస్ హవా కొనసాగనుంది. అధికార కాంగ్రెస్ కు 3438 సీట్లు, 45.6శాతం ఓట్లు పోల్ కానున్నాయి. బీజేపీకి 2327 సీట్లు రాగా, 42 శాతం ఓట్ షేర్ వస్తుందని సర్వేలో తేలింది. కాంగ్రెస్ గత ఎన్నికల కన్నా తక్కువ సీట్లకు పరిమితం కానుండగా, బీజేపీ ఈ రీజియన్ లో భారీగా ఓటు షేర్ తో పాటు సీట్లు సైతం కొల్లగొట్టేలా కనిపిస్తోంది.



# మృతుడి కుటుంబాన్ని

## పరామర్శించిన వట్టే జానయ్య యాదవ్

జయభేరి, సూర్యాపేట:

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేట మండలం రామారం గ్రామానికి చెందిన రామారం గ్రామ సర్పంచ్ బోల్లం సుమతి నాగరాజు గార్ల తండ్రి బొల్లం సత్తయ్య గారు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గారు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల ను ఓదార్చి, ప్రగాఢ సానుభూతినీ వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుడిగే మల్లేష్ యాదవ్,ఎలిజిబెత్, రామారం ex ఎంపీటీసీ సుమన్,పిన్నాయి పాలెం సింగిల్ విండో డైరెక్టర్ సౌడయ్య , పిల్లల మర్రి మాజీ సర్పంచ్ లింగస్వామి, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ లాలు, పిల్లలు మర్రి శివాలయ మాజీ చైర్మన్ వల్లాల సైదులు,కుంభం వెంకన్న, మామిడి ఉదయ్, జానయ్య తదితరులున్నారు.




# తండ్రి కాబోతున్న యంగ్ హీరో నిఖిల్..?

టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ అభిమానులకు గుడ్ న్యూస్. నిఖిల్ త్వరలో తండ్రి కాబోతున్నాడు. నిఖిల్ భార్య గర్భవతి అంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఓ వేడుకలో పాల్గొన్న నిఖిల్ భార్య డాక్టర్ పల్లవి బేబీ బంప్‌తో కనిపించిన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే పల్లవి గర్భవతి అంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ విషయంపై నిఖిల్ మాత్రం ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇక 2020లో డాక్టర్ పల్లవిని నిఖిల్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. 2020 కోవిడ్ టైంలో వీరి పెళ్లి కాగా.. కరోనా నిబంధనలను పాటిస్తూ పెళ్లి చేసుకున్నారు. నిఖిల్ ప్రస్తుతం 'కార్తికేయ 2' సినిమా ఇచ్చిన జోష్‌తో మరో పాన్ ఇండియా చిత్రం స్వయంభు చేస్తున్నాడు. ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. మలయాళ భామ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాలో నిఖిల్ ఓ యోధుడి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది



# లక్ తొక్క తొక్కిన మీనాక్షి చౌదరి...

హీరోయిన్ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఈ బ్యూటీ త్రివిక్రమ్ మహేశ్ బాబు సినిమాలో నటిస్తుంది. ఇక ఈ సినిమాతో ఆమె ఫేట్ మారిపోయింది. వరుసగా ఆఫర్లు క్యూ కట్టాయి. అంతేనా రెమ్యూనరేషన్ కూడా పెంచేసింది. ఇక తాజాగా మరో పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ కొట్టేసింది ఈ భామ. మీనాక్షి చౌదరి తెలుగులో సుశాంత్ తో కలిసి ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఇక ఈ సినిమా తర్వాత రవితేజతో కలిసి ఖిలాడి అనే చిత్రం, అడవి శేష్ నటించిన హిట్ 2 చిత్రంలో మీనాక్షి హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా తర్వాతే త్రివిక్రమ్ గుంటూరు కారంలో ఛాన్స్ ఇచ్చాడు. మొదట గుంటూరు కారం సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా అనుకున్నారు. కానీ ఆమె తప్పుకోవడంతో.. మీనాక్షి పంట పండింది. మీనాక్షి చౌదరి ఎప్పుడైతే గుంటూరు కారం సినిమాలో ఛాన్స్ కొట్టేసిందో.. అప్పుడే ఈ భామకు ఆఫర్లు క్యూ కట్టాయి. వరుస ఆఫర్లు వస్తున్నాయి. గుంటూరు కారం సినిమా కాకుండా మూడు తెలుగు సినిమాలు, రెండు తమిళ సినిమాలు ఈ భామ చేతిలో ఉన్నాయి. విశ్వక్ సేన్ నటిస్తున్న ఓ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా ఎంపిక అయింది. అంతే కాదు.. వరుణ్ తేజ్ మట్కా సినిమాలోనూ ఈ భామే హీరోయిన్.. ఇక దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ సినిమా, సింగపూర్ సెలూన్ అనే తమిళ సినిమాలో ఈ భామ ఛాన్సు కొట్టేసింది. ఇక దళపతి విజయ్ పాన్ ఇండియా చిత్రం 68లోనూ ఈ భామే హీరోయిన్ గా ఎంపిక అయింది. త్రివిక్రమ్ గుంటూరు కారం సినిమా తర్వాత అల్లు అర్జున్ తో సినిమా చేయనున్నాడు. బిగ్ బాస్ బ్యూటీ షాకింగ్ కామెంట్స్ ఇక ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక త్రివిక్రమ్ కు ఓ హీరోయిన్ నచ్చితే... వరుసగా రెండు మూడు సినిమాల్లో ఛాన్స్ ఇస్తాడు అనే విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు గుంటూరు కారంలో నటిస్తున్న మీనాక్షికి గురూజీ మరో ఛాన్స్ ఇచ్చాడన్నమాట. ఇక ఈ పుష్ప 2 సినిమా తర్వాత బన్నీ త్రివిక్రమ్ తో కలిసి ఈ సినిమా చేయనున్నాడు. ఇక ఈ సినిమాలో మీనాక్షి చౌదరితో పాటు.. సంయుక్త మీనన్ కూడా నటించనుందట. ఇక ఈ వార్తలో ఎంత నిజం ఉందో తెలియదు కానీ.. సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అధికారిక ప్రకటన వచ్చే వరకు చూడాల్సిందే.



# పుష్ప-2.. డ్యాన్స్ మాత్రమే కాదండోయ్ అంతకు మించి

పుష్ప.. పుష్ప రాజ్.. అంటూ అద్భుతమైన నటనతో అల్లు అర్జున్ తెలుగు సినీ ప్రేక్షకులను ఎంతగానో అలరించాడు. పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీసును షేక్ చేసింది. స్టైలిష్ స్టార్ సరసన రష్మిక మందన్నా ఈ చిత్రంలో ఆడి పాడగా... ఇద్దరూ డీగ్లామరస్ లుక్ లోనే కనిపించినా ఓ ట్రెండ్ సెట్ చేశారు. దేశ వ్యాప్తంగా సంచలన విజయాన్ని అందుకున్న ఈ చిత్రానికి సీక్వెల్ కూడా ఉంది. అయితే పుష్ప2 సినిమా షూటింగ్ కూడా ఇప్పటికే ప్రారంభమై చాలా వరకు షూటింగ్ పనులను కూడా పూర్తి చేసుకుంది. పుష్ప2 లో కూడా అల్లు అర్జున్, రష్మికలే హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. పుష్ప పార్ట్ 1 కంటే పుష్ప 2 మరింత బాగుంటుందని అంతా భావిస్తున్నారు. అదిరిపోయే పాటలతో పాటు అద్భుతమైన డైలాగ్స్ చెప్పించి థియేటర్లలో ప్రేక్షకులు రచ్చ చేసేలా చేయించాలని చిత్రబృందం భావిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. పుష్ప సినిమాకు వచ్చిన క్రేజ్ ను దృష్టిలో ఉంచుకొనే పుష్ప 2 విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారట డైరెక్టర్ సుకుమార్. పార్ట 1 లోలాగే ఈ సినిమాలోనూ ఓ ఐటెం సాంగ్ పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. పుష్పలో సమంత ఊ అంటావా మావా.. ఊహూ అంటావా మావా పాటకు పెద్ద ఎత్తున క్రేజ్ వచ్చింది. సినిమా బ్లాక్ స్టర్ హిట్టు అవడంలో సమంత ఐటం సాంగ్ కూడా చాలా బాగా పని చేసింది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. అందుకే అంతకు మించిన రేంజ్ లో ఈసారి ఓ ఐటెం సాంగ్ ఉంచాలని.. బాలీవుడ్ నుంచి మాలీవుడ్ వరకు ఎంతోమంది స్టార్ హీరోయిన్లతో చర్చలు కూడా జరిపారట. అయితే అవేవీ వర్కౌట్ కాలేదని.. మరోసారి కూడా స్టార్ హీరోయిన్ సమంతనే రంగంలోకి దించింతే బాగుంటుందని అనుకున్నారట. ఈమె పరువాలకు ప్రతీ ఒక్కరూ ఫిదా కావాల్సిందే! గత కొంత కాలంగా పుష్ప 2 ఐటం సాంగ్ గురించి చర్చలు జరుగుతుండగా... తాజాగా ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. సమంతతోనే పుష్ప2లో ఐటెం సాంగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారట. కేవలం ఆటా పాటా మాత్రమే కాకుండా.. ఆమె గెస్టు రోల్ ఉంటే కూడా బాగుంటుందని డైరెక్టర్ సుకుమార్ భావిస్తున్నారట. కొన్ని సన్నివేశాల్లో సమంత కూడా కనిపిస్తే సినిమాకు చాలా ప్లస్ అవుతుందని అనుకుంటున్నారు. పుష్ప ది రూల్ సినిమాను ఆగస్టు 15వ తేదీ 2024లో రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవలే చిత్రబృందమే నేరుగా ఈ విషయాన్ని ప్రకటించింది. ఈ చిత్రంలో భన్వర్ సింగ్ షెకావత్ క్యారెక్టర్ లో ఫాహద్ ఫాజిల్ నటిస్తుండగా.. సినీల్, ధనుంజయ్, అనసూయ, విజయ్ సేతుపతి కూడా ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మరి స్టార్ హీరోయిన్ సమంత కూడా ఈ సినిమాలో నటిస్తే మరింత ప్లస్ అవుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. చూడాలి మరి ఏం జరగనుందో.





# మళ్లీ దొరికిపోయిన కన్నడ బ్యూటీ

చిత్రసీమలో కొన్ని కాంబినేషన్స్‌కు పునరావృత దోషం ఉండదు. ఎన్నిసార్లు చూసినా చూడముచ్చటగా అనిపిస్తాయి. అలాంటి వారిలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీ ఒకటి. 'గీత గోవిందం' సినిమాలో తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఈ సినిమాతో ఈ పెయిర్ ఈ జంట ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన ఎఫెక్ట్ తో వీరిద్దరూ మళ్లీ కలిసి డియర్ కామ్రేడ్ సినిమా చేశారు. అయితే ఈ సినిమా కమర్షియల్‌గా సక్సెస్ కాలేకపోయినా.. వీళ్ల కెమెస్ట్రీకి మంచి మార్కులే పడ్డాయి. అయితే అన్‌స్క్రీన్‌లో ఎంత సరదాగా ఉంటారో ఆఫ్ స్క్రీన్‌లోనూ వీళ్లు చాలా సరదాగా జోకులు వేసుకుంటూ ఉంటారు. అయితే గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. అయితే రీసెంట్‌గా ఈ వార్తలలో ఎలాంటి నిజాలు లేవన్నట్లు రష్మిక ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తాజాగా విజయ్ దేవరకొండ తన ఇంట్లో దీపావళి వేడుకలు జరుపుకోగా.. ఈ వేడుకలకు రష్మిక వచ్చినట్లు తెలుస్తుంది. ఎందుకంటే.. విజయ్ ఫ్యామిలీ ఉన్న ఇంటి లోకేషన్‌కు.. రష్మిక ఉన్న లోకేషన్ మ్యాచ్ అవుతుంది. గతరాత్రి రష్మిక తన ఇన్‌స్టాలో హ్యాపీ దీపావళి మై లవ్స్ అంటూ చీరకట్టులో ఓ బెంచ్‌పై కూర్చున్న ఫోటోలను పంచుకుంది. రష్మిక పోస్ట్ చేసిన కొద్ది సేపటికే విజయ్ దేవరకొండ కూడా హ్యాపీ దీపావళి మై లవ్స్ అంటూ ఫ్యామిలీతో కలిసి దిగిన ఫోటోలను పంచుకున్నాడు. అయితే రష్మిక పోస్ట్ చేసిన ఫోటోలో బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న గోడలు.. విజయ్ ఇంటి గోడల్లాగే కనిపిస్తున్నాయి. ఇక ఇది చూసిన నెటిజన్లు ఎందుకు రష్మిక ఈ దాగుడుమూతలు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com